

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD

: fb.com/vaartha Digital



Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-08-2025,సోమవారం


## రాష్ట్రంలో 84శాతం మందికి సన్న బియ్యం-ఉత్తమ్



**హైదరాబాద్,ఆగస్టు 1:** తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు 84 శాతం మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ పంపిణీ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలోని ఎక్కువ మంది లబ్ధిదారులు నాణ్యమైన ఆహారాన్ని పొందుతున్నారని మంత్రి వివరించారు.రేషన్ కార్డుల పెరుగుదల-కాంగ్రెస్ ప్రభుత్వ కృషి తెలంగాణలో రేషన్ కార్డుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.బీఆర్ఎస్ హయాంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంఖ్య 98.59 లక్షలకు చేరిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం కొత్తగా 8.64 లక్షల కార్డులు జారీ చేసిందని,తద్వారా మరింత మంది పేదలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఇది ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది.నాణ్యతలో మార్పు:దొడ్డు బియ్యం నుంచి సన్న బియ్యానికి గత ప్రభుత్వ హయాంలో దాదాపు 2.81 కోట్ల మందికి నాసిరకమైన దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేశారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు.అయితే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 3.17 కోట్ల మందికి నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు.ఈ మార్పు ద్వారా లబ్ధిదారులు మెరుగైన ఆహారాన్ని పొందుతున్నారని, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు.సన్నబియ్యం పంపిణీ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## సామాన్యుడికి దర్శనం కష్టమేన?



.సరాసరి 70-80 వేలమందివరకు మాత్రమే ఆలయం లోపల జయలఘుల

. సామాన్యభక్తులకు మూడు నాలుగుగంటల్లోనే చేయించాలనుకోవడం సంభవమేనా?

.గత ఏడాదికాలంగా ఎఐ అమలుపై కసరత్తు చేస్తూనే ఉన్నారు.

**తిరుమల,ఆగస్టు 4:** కృత్రిమమేధస్సుతో (ఎఐ) వేంకటేశ్వరస్వామి దర్శనం సామాన్యభక్తులకు మూడు నాలుగుగంటల్లోనే చేయించాలనుకోవడం సంభవమేనా?ఆలాంటి ప్రయత్నాలు చేయడం మంచిదికాదా?అనే ప్రశ్నలు ఇప్పుడు టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.మొన్నటి వరకు ఎఐ సాంకేతిక వినియోగం టిటిడిపాలకచు కోవడంలోమండలి,అధికారులు గూగు ల్ టిసిఎస్ సహకారం కోరామని,దశలవారీగా ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాల్సి ఉందని ప్రకటనచేశారు.దీనికితాజాగా ఆదివారం ఉదయం తిరుమల లో టిటిడి మాజీ ఇఒ,ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వి సుబ్రమణ్యం వ్యాఖ్యలు టిటిడిని ఇరకాటంలో పడేశాయనేది భక్తుల్లో ఆలోచన.కృత్రిమ మేధస్సు ను(ఎఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవుడు తన శక్తితో ఎంత గ్రహించినా ఆలయం లోపల దర్శన పరిమితులు ఉన్నాయని అనుభవ పూర్వకమైన వాదన వినిపించారు.ఇదే సమయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచనలతో కూడిన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అసలు ఎఐతో గంట, రెండుగంటల్లోనే శ్రీవారిదర్శనాన్ని చేయిస్తామన్న విధానాన్ని విరమిం చుకోవాలని సూచనలు చేశారు. ఇప్పటికే కొందరు భక్తుల సంభాషణను విన్నానని,రెండు మూడు గంటల్లోనే దేవుని దర్శనం చేయిస్తామని ఆలోచన విధానం గురించి వారు చర్చించారన్నారు.ఇదీ ఆలయంలోపల అమలుచేయడం సాధ్యంకానిదని అన్నారు. టిటిడి ఈ ఆలోచనలకు స్వస్తిపలకాలని తెలిపారు.ఇప్పటి పరిస్థితుల్లో రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 7080 వేలమందివరకు మాత్రమే ఆలయం లోపల జయలఘుల వరకే మహాలఘు దర్శనం చేయించగలుగుతున్నారు.గంటకు 4,500 మంది భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పి స్తున్నా మరీ అంతకుమించి భక్తులకు క్షణకాలంకూడా దర్శనం చేయించలేక పోతార నేది వినిపిస్తున్న వాదనలు,ఇప్పటికే ఆలయం లోపల బంగారు వాకిలిలో మహా లఘులో మూడువరుసలు విధానం అమలవుతున్నా ఎక్కడో కులశేఖరపడిదాటాక కొలువైన దేవదేవుడ్ని క్షణకాలం అటుచూసేలోపే సిబ్బంది,శ్రీవారిసేవకులు లాగేస్తుండటంతో భక్తులు సంతృప్తిచెందడంలేదు.తిరుమల ఆలయంలో ఉదయంవేళ ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు,శ్రీవాణి బ్రేక్ దర్శనాలు తప్ప మిగిలిన అన్నిరకాల దర్శనాలు మహాలఘువిధానమే అమలవుతోంది.ప్రయోగాత్మకంలోనూ సందిగ్ధాలు!సామాన్యభక్తుడికి మూడుగంటల్లోనే వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించే విషయంఎలా ఉన్నాగతఏడాది కాలంగా ఎఐఅమలుపై కసరత్తు చేస్తూనేఉన్నారు.పైగా ఈవిధానం ప్రస్తుతం విదేశాల్లో అమలు చేస్తున్న గూగుల్,టిసిఎస్ సంస్థల సహకారం కోరినా తిరుమలలో తొలుత ప్రయోగాత్మక అమలులోనూ సందిగ్ధాలు ఎదురయ్యాయి.ఒదశలో దీన్నిఅమలు చేయడం కష్టమని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సంస్థలు వ్యక్తంచేశాయి.



## అవయవదానంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

**హైదరాబాద్,ఆగస్టు4:** తెలంగాణరాష్ట్రం మరోసారి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అవయవదానంలో దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది.ఇది రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తాజా గణాంకాలు వెలువడ్డాయి.వాటి ప్రకారం,తెలంగాణ రాష్ట్రం 2024లో అత్యధిక అవయవదానాలు చేసింది. జాతీయ అవయవ మార్పిడి సంస్థ (నోటో) ఈ గణాంకాలను విడుదల చేసింది.జీవితం అనంతరం దానంచేసిన అవయవాల సంఖ్యగణ నీయంగా పెరిగింది. తెలంగాణ ఈవిభాగంలో దేశంలోనే ముందంజలో ఉంది.ఇది సామాజిక చైతన్యానికి నిదర్శనం.రాష్ట్రప్రభుత్వం నడుపుతున్న జీవన్‌దాన్ కార్యక్రమం కీలకం.ఈపథకం ద్వారా అవయవదాతల సంఖ్య వేగంగా పెరిగింది.ఇది రాష్ట్ర విజయానికి వెన్నెముకగా నిలిచింది.ప్రతి ఏడాది పెరుగుతున్న దాతల సంఖ్య 2021లో 162మంది దాతలు నమోదు అయ్యారు.2022 నాటికి ఆ సంఖ్య 194కి చేరింది.ఈ ధోరణి 2023,2024లో కొనసాగింది.ఇది స్థిరమైన అభివృద్ధిని చూపిస్తుంది.2023లో తమిళనాడు, కర్ణాటకతో పోటీపడి ముందంజలో నిలిచింది. మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఒకఉదాహరణగా నిలుస్తోంది.జీవన్‌దాన్‌ద్వారా కిడ్నీలు, >>2



## గృహజ్యోతి కి సాంకేతిక ఇబ్బందులు

**హైదరాబాద్,ఆగస్టు4:** తెల్ల రేషన్‌కార్డులు కొత్తగా పొందినవారు గృహజ్యోతి,రాయితీగ్యాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఉత్సాహపడు తున్నా వెబ్‌సైట్లో గ్యాస్‌ఆప్షన్ ఓపెన్ కాకపోవడంతో దిగాలు పడుతున్నారు.గృహజ్యోతితో జీరో బిల్లు పొందాలను కొనేవారికి"కూడాసాంకేతిః పరమైన ఇబ్బందులు తలెత్తున్నాయి.తెల్లరేషన్‌కార్డులు కొత్తగా పొందిన వారికి ఉచిత విద్యుత్తు, రాయితీ పైగ్యాస్,తదితర సంక్షేమ పథకాలు వరించనున్నాయి.కొత్త రేషన్‌కార్డులు జారీతోజిల్లాలో గృహజ్యోతి లబ్దిదారుల సంఖ్య పెరగనుంది.ఈ పథకం నిరుపేదలు,బలహీన వర్గాల ప్రజలకువరంగా మారింది.ప్రభుత్వం నెలకు200యూనిట్ల లోపు విద్యుత్తు సిలిండర్ వినియోగించుకున్న వారికి జీరోబిల్లు జస్తున్నారు.పథకాలకుదరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది.పదేళ్లుగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో అర్హతలు ఉన్నప్పటికి ప్రభుత్వంలో వివిధ పథకాలకు చాలామంది అర్హులుదూరమయ్యారు.ప్రస్తుతం రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో లబ్దిదారుల్లో ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్‌కార్డులు కలిగి >>2

## నోటిపై స్టేషన్‌లో కేసులు చెల్లవు




**విజయవాడ,ఆగసు4:** నోటిపై కాని పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. నోటిపై కాని స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) నమోదు చేసిన 15కేసులను రద్దు చేసింది.వీటికి సంబంధించిన ఎఫ్ఎఆర్లను కూడ రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఆయా కేసులునమోదు చేసేనాటికి విజయవాడలోని ఎసిబి సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సిఐయూ) కార్యాలయాన్ని పోలీస్‌స్టేషన్గా నోటపై చేయలేదని,దీనిపై ప్రభుత్వం ఎలాంటి గెజిట్ నోటిఫికేషణ్ జారీ చేయలేదని గుర్తు చేసింది.ఈ నేపథ్యంలో విజయవాడ ఎసిబి సిఐయూలో నమోదైన ఎఫ్ ఐఆర్లకు చట్టబద్దత ఉండదని పేర్కొంది.సదరు ఎఫ్‌ఆర్లను >>2

## ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు1:** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే మూడు రోజులు (ఆగస్టు 4-6,2025) ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని,దీని ప్రభావంతో రాయలసీమ, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.మూడు రోజుల వాతావరణ సూచన ఇండియా మెటీరియాలాజికల్ డిపార్ట్‌మెంట్ మరియు ఆధారంగా,ఆగస్టు 4-6,2025 వరకు రాష్ట్రంలో వాతావరణం ఈ విధంగా ఉంటుంది.ఆగస్టు 4, 2025 (సోమవారం)ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు: అనంతపురం,శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ.తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు:పార్వతీపురంమన్యం,అల్లూరి సీతారామరాజు,ఏలూరు,గుంటూరు, బాపట్ల,కర్నూలు,నంద్యాల,కడప,తిరుపతిజిల్లాల్లో.తేలికపాటివర్షాలు: రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో.హెచ్చరిక:పిడుగులు,గంటకు40-50కి.మీ. వేగంతోగాలులు వీచే అవకాశం.ఆగస్టు 5,2025(మంగళవారం)ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు:పల్నాడు,ప్రకాశం,కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ.తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు: శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో.తేలికపాటి వర్షాలు: మిగతా జిల్లాల్లో.హెచ్చరిక: ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే



అవకాశం.ఆగస్టు 6, 2025 (బుధవారం)ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు: పల్నాడు,అనంతపురం,శ్రీ సత్యసాయి,కడప,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ.తేలిక పాటినుంచి ఓమోస్తరు వర్షాలు:శ్రీకాకుళం,విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు,ప్రకాశం,నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో.తేలికపాటి వర్షాలు: మిగతా జిల్లాల్లో.హెచ్చరిక: గంటకు 40-50 కి.మీ. వేగంతో గాలులు, పిడుగులు.ప్రభుత్వ చర్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అధికారులను అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమాచారాన్ని ప్రజలకు మొబైల్ ద్వారా అందించాలని ఆదేశించారు.నీటి ఎద్దడి,ఆస్తి నష్టాన్ని నివారించేందుకు నీటిపారుదల, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సన్నద్ధంగా ఉన్నాయి.సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు >>2




## రూ.5 వేల కోట్ల రుణం..రిజర్వ్ బ్యాంక్ కు సర్కార్ ఇండెంట్!

**హైదరాబాద్,ఆగస్టు 4:** తెలంగాణలో గ్యారంటీ పథకాలు,ఇతరసంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల తో పాటు,పెండింగ్ బిల్లుల తదితర అవసరాల కోసం రాష్ట్రసర్కార్ రుణాన్ని సమీకరించాలని నిర్ణయించింది.ఇందుకు గాను రిజర్వ్‌బ్యాంక్ నుంచిరూ.5 వేలకోట్లు తీసుకునేందుకు కసరత్తులు చేస్తోంది. దీనికి సంబంధించి రిజర్వ్‌బ్యాంక్ ఇండెంట్ పెట్టింది.ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లనుతనఖా పెట్టడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించనుంది.19 ఏళ్ల కాలపరిమితితో రూ.1,000కోట్లు,22ఏళ్లకాల పరిమితితోరూ.1,000కోట్లు,23ఏళ్ల కాలపరిమితి తో రూ.2 వేలకోట్లు,24 ఏళ్ల కాలపరిమితితో మరో రూ.1,000 కోట్లు రుణం తీసుకోనున్నట్లు ఆర్థిక శాఖ అధికవర్గాల ద్వారా తెలియవచ్చింది.తొలి త్రైమాసికంలో కాగా తెలంగాణ సర్కార్‌గత నెలాఖరులోరూ.3,500కోట్ల రుణంతీసుకుంది.దీంతో ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.17,400 కోట్ల రుణ సమీకరణ చేసింది.రెండో త్రైమాసికం జూలై నుండి సెప్టెంబరు వరకూ రూ.12,000 కోట్లురుణం తీసుకుంటా మని రిజర్వ్‌బ్యాంక్ ప్రతిపాదనలు పంపించింది.అయితే,ఒక్క జూలైలోనే రూ.8.500 కోట్లు సేకరించింది.దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ నుంచి ఇప్పటి వరకూ రూ.25,900 కోట్లు రుణాన్ని సేకరించింది.




## మత మార్పిడిని, నిరాకరించిందన్న కసితో యువతిని హతమార్చిన దుండగులు

**భోపాల్,ఆగస్టు4:** మధ్యప్రదేశ్‌లోని నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది.35 ఏళ్ల భాగ్యశ్రీ నామ్‌దేవ్ ధనుక్‌ను షేక్ రాయీస్ (42) అనే వ్యక్తి దారుణంగా హత్య చేశాడు.నిందితుడు ఆమెను ఇస్లాంలోకి మారాలని,పెళ్లి చేసుకోవాలని చాలా కాలంగా వేధిస్తున్నాడని సమాచారం.భాగ్యశ్రీ నిరాకరించడంతో,ఆమె ఇంట్లోకి చొరబడి గొంతు కోసి,కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘాతుకం జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.వేధింపులు,పోలీసుల నిర్లక్ష్యంపై ఆరోపణలు బాధితురాలి సోదరి సుభద్రబాయి మాట్లాడుతూ,రాయీస్ తన సోదరిని చాలా కాలంగా మతమార్పిడి,పెళ్లికోసం వేధిస్తున్నాడని తెలిపారు. జుట్టు పట్టుకుని ఈడ్చి, కొట్టడంతో పాటు దారుణంగా హింసించేవాడని వెల్లడించారు.మత మార్పిడికి,పెళ్లికి నిరాకరించడంతోనే ఈ హత్య జరిగిందని ఆమె చెప్పారు. మరోవైపు,ఈ ఘటనకు మూడు,నాలుగు రోజుల ముందే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ,నిందితుడిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.లవ్ జిహాద్ ఆరోపణలు,నిరసనలు ఈ దారుణమైన హత్య హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఇది లవ్ జిహాద్‌లో భాగమని ఆరోపణలు వస్తున్నాయి. నిందితుడిని ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు వెల్లువెత్తాయి.మాజీ మంత్రి అర్చన చిటినిస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## కొలిక్కిరాని సాదా బైనామా దరఖాస్తులు

**హైదరాబాద్,ఆగస్టు 1:** తెల్ల కాగితాలపై చేసుకున్న భూకొనుగోలు ఒప్పందాల (సాదాబైనామాల)ను క్రమబద్ధీకరించాలంటూ సామాన్యుల నుంచి పెద్దఎత్తున డిమాండ్‌ఉంది.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో 40శాతం వీటిపైనేఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8.90లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో క్రమబద్ధీకరణకు పలుసెక్షన్లను చేర్చడంతో బాధితులు ఆశతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో 2016లోతొలిసారి సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపట్టారు. 2014జూను ముందు జరిగిన ఒప్పందాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీచేసింది.11.19లక్షల మంది రైతులు దరఖాస్తు చేయగా6.18 లక్షల మందిని అర్హులుగా గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు.క్రమబద్ధీకరణకు ఎదురు చూస్తున్నారు2020లో మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆఏడాదిఅక్టోబరు 12నుంచి30 వరకు ఇచ్చిన గడువులో 2.24లక్షల దరఖాస్తులు వచ్చాయి. గడువును నవంబరు 10 వరకు పొడిగించగా 6.66లక్షలువచ్చాయి.మొత్తం 8.90లక్షల మంది దరఖాస్తుదారులు దాదాపు20 లక్షల ఎకరాల క్రమబద్ధీ కరణకు ఎదురుచూస్తున్నారు.గత ప్రభుత్వహయాంలో అందిన సాదాబైనామా దరఖాస్తులన్నీ,ఉన్నాయా లేదా అనేసందేహాలు తలెత్తుతున్నాయి.కోర్టు ఆదేశాలకు అనుగుణంగా గతంలో ఒక దఫా దరఖాస్తుల పరిశీలన చేపట్టారు.అదే సమయంలో దరఖాస్తులేవీ పెండింగ్లో ఉండొద్దంటూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశా లతో కొన్ని జిల్లాల కలెక్టర్లు



ఎడాపెడా ఆన్లైన్లో తిరస్కరించారు. దరఖాస్తులను తిరస్కరించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 22,509 దరఖాస్తులు రాగా,12,947 తిర్కరించారు. మహబూబాద్లో37,129దరఖాస్తులు రాగా 20792 తిరస్కరించారు.అదే విధంగా నిజామాబాద్లో 10,122కి9504తిరస్కరించగా వనపర్తిలో 3654కి3408,నల్గొండలో14,409కి 14,166, సంగారెడ్డిలో 3669 దరఖాస్తులు రాగా 2726 దరఖాస్తులను తిరస్కరించారు.రాజన్న సిరిసిల్లలో వచ్చిన 5842 సాదా బైనామాదరఖాస్తులన్నింటిని తిరస్క రించడం గమనార్హం.ప్రస్తుతం ఈ రైతుల్లో అనేక మంది రైతులు తాజాగా నిర్వహించిన రెవెన్యూ సదుస్సుల్లో దరఖాస్తు చేసి ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.యాజమాన్య హక్కుల చట్టం భూ యాజమాన్య హక్కుల చట్టం ఆర్వోఆర్ 1971వీలు సాదాబై నామాల క్రమబద్ధీకరణకు కల్పిస్తోంది.ఆ చట్టాన్ని2020 అక్టోబరు29నప్రభుత్వంరద్దు చేసింది.కొత్తగా తెలంగాణ పాసుపుస్తకాలు,యాజమాన్య హక్కుల చట్టం ఆర్వోఆర్ 2020ను అమల్లోకి తెచ్చింది.సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేయడం లేదంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఆర్వోఆర్ 2020 లో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వీలుకల్పించే సెక్షన్లు ఏవీ లేవని న్యాయస్థానం పేర్కొం అన్ని అర్జీలను ఆర్వోఆర్ 1971 చట్టం అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులకు మాత్రం అవకాశం కల్పించింది.దాని ప్రకారం 2020 అక్టోబర్చు 29కి ముందు అందిన2.24లకల దరఖాస్తుల క్రమబద్ధీ కరణకు వీలుఏర్పడింది. కానీ అన్ని అర్జీలను దృష్టిలో పెట్టుకుని చట్టసవరణ చేయడానికి వీలుగాఆర్డినెన్స్ తీసుకురావాలని నాటి ప్రభుత్వం భావించినాముందడుగు పడలేదు.ఈ కేసుకోర్టులో కొనసాగుతూనే ఉంది.కోర్టు నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా క్రమబద్ధీకరణ విషయంలో ముందుకు వెళ్లాలని రెవెన్యూశాఖ నిర్ణయించింది.

# అవయవదానంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

>> కాలేయం,గుండె, ఊపిరితిత్తులు దానం అవుతున్నాయి.కంటి కార్నియాలు,క్లోమాలు కూడా లబ్ధిదారులకు అందుతున్నాయి. ఇది మరొకరికి ప్రాణవాయువు అవుతోంది.కోవిడ్ తర్వాత అవగాహన పెరగడం కీలకం కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగింది. మరణించిన వారి కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నాయి. ఇది నిపుణుల అభిప్రాయం.దేశవ్యాప్తంగా అవయవదానం రేటు 0.8 మాత్రమే. కానీ తెలంగాణలో ఇది 4.88గా నమోదైంది.ఇది రాష్ట్ర విశిష్టతను తెలియజేస్తోంది.తెలంగాణ ప్రభుత్వం సాగిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఫలప్రదంగా ఉన్నాయి.ఆసుపత్రులు,అధికారులు,సంస్థల మధ్య సమన్వయం బాగుంది.అందువల్లే ఈ ప్రగతి సాధ్యమైంది.అవయవాల కొరతను తగ్గించడంలో తెలంగాణ ముందుంది.ఇతర రాష్ట్రాలు ఈ నమూనాను అనుసరించవచ్చు. ఇది ప్రాణాలు నిలబెట్టే మార్గంగా మారుతోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు భారీ వర్షాలు

>> 112, 1070, 18004250101 అందుబాటులో ఉన్నాయి.రైతులకు సూచనలు వర్షాలు రాబోయే రోజుల్లో పంటలపై ప్రభావం చూపవచ్చని, రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.వరి,పత్తి, సోయాబీన్ వంటి ఖరీఫ్ పంటలు ఈ సమయంలో పండించే దశలో ఉంటాయి కాబట్టి, నీటి నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.సోషల్ మీడియాలో చర్చ శ్రీ ప్లాట్‌ఫారమ్‌లో ఈ వర్ష సూచనలు చర్చనీయాంశంగా మారాయి.ఒక వినియోగదారు,రాయలసీమ,పల్నాడులో భారీ వర్షాలుకురు స్తాయని హెచ్చరించింది.రైతులు,ప్రజలు జాగ్రత్తగా ఉండండి"అనిపోస్ట్‌చేశారు.మరొకరు,పిడుగుల హెచ్చరికతో అందరూ అప్రమత్తంగా ఉండాలి.చర్యలు సమర్థవంతంగా ఉన్నాయి అని రాశారు.

# గృహజ్యోతి కి సాంకేతిక ఇబ్బందులు

>> ఉండి పథకాలు పొందనివారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా 5.61లక్ష రేషన్ కార్డులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పలు పథకాలను అమలుచేస్తోంది.వీటిలో ముఖ్యంగా మహాలక్ష్మి శ్రీ పథకంలో భాగంగా రూ.500లకే వంటగ్యాస్, గృహజ్యోతిలో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు వంటి వాటికి రేషన్కార్డులు తప్పనిసరి చేసింది. దీంతో కార్డులేని కుటుంబాలు పథకాలు పొందలేకపోయారు.ప్రభుత్వ నిర్ణయంతో ఈ సమస్య తీరనుంది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన కార్యాలయాల్లో, పట్టణాల్లోని లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించాలి. రాయితీ గ్యాస్ కోసం లబ్ధిదారులు తమ ఆధార్కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీలతోపాటు గ్యాస్ కనెక్షన్ ధ్రువీకరణ పత్రాలు మండల పరిషత్తు కౌంటర్లతో సమర్పించాలి. ప్రస్తుతం వెబ్సైట్లో రాయితీ గ్యాస్ ఆప్షన్ ఓపెన్ కావడం లేదని గృహజ్యోతి పథకం ఆప్షన్ మాత్రమే సెలక్ట్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కొత్తగా తెల్లరేషన్ కార్డులు అందజేస్తుండగా ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యా యలంలో ప్రభుత్వం నమోదుకు ఆదేశాలు జారీ చేస్తే జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో గృహజ్యోతి లబ్ధిదారులు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తామని విద్యుత్తు అధికారులు కు తెలిపారు.

# నోటిఫై స్టేషన్‌లో కేసులు చెల్లవు

>> రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ తీర్పు ఇచ్చారు. ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 15 మంది అధికారులు, ఉద్యోగులపై విజయవాడలోని ఏసీబీ సిఐయూ కార్యాలయం ఎఫ్ఐఆర్ లు నమోదు చేసింది.నోటిఫై కాని పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినందున వాటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని, వాటిని కొట్టివేయాలని కోరుతూ 15 మంది అధికారులు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. పిటీష నర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.సిఆర్పీసీ సెక్షన్2(ఎస్) ప్రకారం పోలీస్ స్టేషన్గా గుర్తించేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. విజయవాడలోని ఎసిబి సీఐయూ కార్యాలయాన్ని పోలీస్ స్టేషన్గా నోటిఫై చేస్తూ ప్రభుత్వం ఎటాంటి గెజిట్ నోటిఫి కేషన్ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.సాంకేతిక కారణాలు చూపి ఎఫ్ ఐఆర్ ను కొట్టివేయాలని కోరలేరని తెలిపారు. ఎసిబి విభాగంలోని జాయింట్ డైరెక్టర్ల కార్యాలయాలను పోలీస్ స్టేషన్లుగా గుర్తిస్తూ 2003లో ప్రభుత్వం జిఒ ఇచ్చిందన్నారు. పునర్విభజన చట్టంలోని సెక్షన్లు 101,102 ప్రకారం రాష్ట్ర విభజన అనంతరం ఆ చట్టాలు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ లోని ఏసీబీ సీఐయూ కార్యాలయాన్ని పోలీస్టేషన్గాగా నోటిఫై చేస్తూ 2022లోనే నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ, కేసులు నమోదు చేసేందుకు వాటికి తాత్కాలికంగా అర్హత ఉంటుందన్నారు.



# ధర్మస్థల తవ్వకాల్లో కీలక ఆధారాలు

**బెంగళూరు,ఆగస్టు 4:** దేశంలోనే సంచలనం రేపుతోన్న కర్ణాటకలోని ధర్మస్థల కేసు రోజుకో మలుపు తిరుగుతున్నది. వందలాది మహిళలు, బాలికలను అత్యంత దారుణంగా లైంగికదాడులకు పాల్పడి ఆపై వారిని హతమార్చారు.చంపి, ఆపై రహస్యంగా వారిని సమాధి చేసేవారు. వాస్తవాలు సమాధి అయ్యాయని నిందితులు భావించారు.కానీ ఆ సమాధి నిజాలు వెలుగులోకి వచ్చేసరికి కర్ణాటక సర్కారు ఉక్కిరిబిక్కిరైపోతున్నది. ధర్మస్థల క్షేత్రంలో సిట్ తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 10 ప్రాంతాల్లో తవ్వకాలు ముగిశాయి. పలు చోట్ల అస్థిపంజరాలు, ఎముకలు దొరికాయంటూ ప్రచారం జరుగుతోంది.నేడు సిట్ అధికారులు 11,12వ ప్రాంతంలో తవ్వకాలు ప్రారంభించారు. 11వ ప్రాంతంలో కీలక ఆధారాలు లభ్యమైనట్లు సమాచారం.దుస్తులు, చెప్పుల ఆనవాళ్లు లభ్యం,చెదలు పట్టిన దుస్తులు,చెప్పుల ఆనవాళ్లు లభ్యమైనట్లు తెలుస్తోంద. తవ్వకాల్లో బయటపడిన వాటి గురించి సిట్ అధికారులు పూర్తిస్థాయిలో ధృవీకరించడంలేదు. అస్థిపంజరాల గుర్తింపు కోసం జిపిఆర్గ్రౌండ్ పెనెట్రేటింగ్ తవ్వకాలు జరపాలంటే లేఖ రాశారు. 11ఏళ్లలో నేత్రావతి నది పరిసర ప్రాంతాలు, అటవీపూర్తిగా మారిపోయిందంటూ లేఖలో మెడికో తల్లి పేర్కొన్నారు.ఈ దర్యాప్తు కొనసాగుతుండగానే, బెళ్తంగడి పోలీస్టేషన్లో 2000నుండి2015 మధ్యకాలంలో నమోదైన అసహజ మరణాలకు సంబంధించిన రికార్డులుగల్లంతైనట్లు ఆర్టీఐ కార్యకర్త జయంత్ వెల్లడించారు.దీనిపై జయంత్ సిట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధ్యతతో కూడిన పదవుల్లో ఉంటూనేఅక్రమాలకుపాల్పడ్డవారిని చట్టం ఏ శిక్ష విధించినా తక్కువే అని బాధిత కుటుంబాలు అంటున్నాయి.ఎంతో భద్రంగా ఉంచాల్సిన రికార్డులు గల్లంతైనట్లు ఆర్టీఐ అనడంఎంతవరకు సమంజసం? ఈ కేసు ఆదినుంచి అనేక మలుపులు తిరుగుతున్నది. ఇందులో ఉన్న నిందితులకు బడా రాజకీయనాయకుల ప్రమేయం ఉందనేఆరోపణలకు బలం చేకూరుతున్నది.

# రేవంత్‌పై కవిత విమర్శలు - 72 గంటల దీక్ష



**హైదరాబాద్,ఆగస్టు4:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణలో బీసీలకు 42రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఆగస్టు 4,2025 నుంచి ఇందిరా పార్క్ వద్ద ధర్నాచౌక్‌లో 72 గంటల నిరాహార దీక్ష చేపట్టిన ఆమె,బీసీలకు రాజకీయ,విద్యా,ఉపాధి రంగాల్లో న్యాయం జరగాలని కోరారు.బీసీ రిజర్వేషన్ డిమాండ్ కవిత మాట్లాడుతూ,తెలంగాణలో సగభాగం జనాభా బీసీలుగాఉన్నప్పటికీ, వారికి రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది,కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదు, అని ఆమె ఆరోపించారు.స్థానిక సంస్థలఎన్నికల్లో 42 బీసీ రిజర్వేషన్‌లను వెంటనేఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ,ఈదీక్షను తెలంగాణజాగృతి బ్యానర్‌పై చేపట్టారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రప్రభుత్వానికి పంపి,బాధ్యత నుంచి తప్పించు కోవాలని చూస్తోందని కవిత ఆరోపించారు.తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆలస్యం చేసినప్పుడు కోర్టుకు వెళ్లి తీర్పు సాధించింది. తెలంగాణ ప్రభుత్వం ఎందుకు కోర్టుకు వెళ్లడం లేదు?'అని ఆమె ప్రశ్నించారు.కాంగ్రెస్ మరియు బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని, దీని కారణంగానే రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై చర్యలు తీసుకోవడం లేదని ఆమెఆరోపించారు.కవిత,రేవంత్ రెడ్డి ఢిల్లీకి బహుళసార్లు వెళ్లినప్పటికీ, బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి ప్రధాని నరేంద్రమోదీతో చర్చించలేదని విమర్శించారు.ఫలితాలు లేకుండా ఢిల్లీకి అత్యధిక సార్లు వెళ్లినందుకు రేవంత్ గిన్నిస్ రికార్డు సాధించవచ్చు,అని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.బీజేపీపై విమర్శలు బీసీలకు 42రిజర్వేషన్ బిల్లును ఆమోదించడంలో బీజేపీ కూడా విఫలమైందని కవిత ఆరోపించారు.బీజేపీ బీసీ ముఖ్య మంత్రులు,ప్రధాన మంత్రులను నియమించామని చెబుతోంది, కానీ బీసీ రిజర్వేషన్‌ల విషయంలో చిత్తశుద్ధిచూపడం లేదు. తెలంగాణ నుంచి రెండు కేంద్రమంత్రులు ఉన్నప్పటికీ, వారు ఈబిల్లుపై ఏమీ చేయలేదు," అని ఆమె విమర్శించారు.ముస్లిం రిజర్వేషన్‌పై ప్రత్యేకడిమాండ్ కవిత, ముస్లింలకు 10అదనపు రిజర్వేషన్‌లను పార్లమెంట్‌లో ప్రత్యేకబిల్లుద్వారా ఆమోదించాలని డిమాండ్ చేశారు.ముస్లింలను మినహాయించి,బీసీలకు 42రిజర్వేషన్‌లను అమలు చేయాలని రేవంత్‌రెడ్డి స్పష్టంగాచెబితే,బీజేపీ ఎందుకు ఒప్పుకోదో మేము చూస్తాం,అని ఆమె సవాల్ విసిరారు. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని సూచించారు.రేవంత్ రెడ్డి బీజేపీ పై నెపంనెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని,బీసీ బిల్లును ఆమోదించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు.తెలంగాణ జాగృతి ఉద్యమం ఫలితంగానే 2018 పంచాయతీ రాజ్ యాక్ట్‌లో సవరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది,అని ఆమె గుర్తు చేశారు.దీక్షకు ముందు నివాళి దీక్షకు ముందు కవిత, బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,సామాజిక న్యాయం కోసం పోరాడిన ఈనాయకుల స్ఫూర్తితో బీసీలహక్కుల కోసం ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.మా లక్ష్యం బీసీలకు రాజకీయ శక్తిని అందించడం. తెలంగాణలో 112 బీసీ కులాలకు ప్రాతినిధ్యం లభించాలి,అని ఆమె పేర్కొన్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెలంగాణ శాసనసభలో ఆమోదించబడిన రెండు బీసీ రిజర్వేషన్ బిల్లులు మార్చి2025 లో కేంద్రప్రభుత్వానికి పంపబడ్డాయి,కానీఇప్పటి వరకు రాష్ట్రపతి ఆమోదం లభించలేదు.అలాగే,గవర్నర్ వద్ద ఉన్న ఆర్డినెన్స్‌పై కూడా ఆమోదం ఆలస్యమవు తోందనికవిత ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు,సుప్రీం కోర్టులో పిటిషన్‌లు దాఖలు చేసి ఒత్తిడి తేవాలి,అని ఆమె సూచించారు.కవిత,రేవంత్‌రెడ్డి ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నాచేయాలని ప్రకటించినప్పటికీ,ఇది బీహార్ ఎన్నికల కోసం రాజకీయ లబ్ధి కోసమేనని,బీసీ సమాజాన్ని మోసం చేసేప్రయత్నమని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకుల గత ధర్నాను వారి నాయకుడు రాహుల్‌గాంధీ. కూడా పట్టించుకోలేదు," అని ఆమె విమర్శించారు.

# రిజిస్టర్డ్ పోస్ట్ సేవలకు వీడ్కోలు.. తపాలా శాఖ కీలక నిర్ణయం





**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా కొనసాగిన రిజిస్టర్డ్ పోస్ట్ సేవలను సెప్టెంబర్ 1,2025 నుంచి పూర్తిగా మూసివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సేవను ఇకపై అందించకుండ, దానిని స్పీడ్ పోస్ట్ సేవలలో విలీనం చేయాలని నిర్ణయించింది. డిజిటల్ యుగంలో మారుతున్న అవసరాలు, వినియోగదారుల ప్రాధాన్యతలు, తగ్గిన డిమాండ్ఇవన్నీ ఈ నిర్ణయానికి దారి తీసిన ముఖ్యమైన కారణాలుగా తపాలా శాఖ పేర్కొంది.ఈ సేవ లక్షలాది మంది ప్రజల జీవితాల్లో అంతర్భాగం. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పోస్ట్‌మ్యాన్ ఉద్యోగ ఆఫర్లు, లీగల్ నోటీసులు, ప్రభుత్వ నోటిఫికేషన్‌లు లేదా ఏదైనా అభినందన లేఖను వారి ఇళ్లకు అందించేవాడు. ఇది కొన్నిసార్లు ప్రజలకు ఆనందాన్ని, కొన్నిసార్లు దుఃఖాన్ని తెచ్చిపెట్టింది. ప్రైవేట్ కొరియర్ యాప్‌లు, ప్రస్తుతం నడుస్తున్న ట్రాకింగ్ సేవలను ఉపయోగించే నేటి తరానికి ఈ మార్పు చిన్నవిషయంగా అనిపించవచ్చు. కానీ మన తల్లిదండ్రుల తరం ప్రజలు ఈ సేవతో భావోద్వేగపరంగా అనుబంధించి ఉంది.స్పీడ్ పోస్ట్‌గా భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్ సర్వీస్‌తో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ ఏకీకరణ వెనుక ప్రధాన కారణాలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మెరుగైన ట్రాకింగ్ సౌకర్యాలు, కస్టమర్ సౌలభ్యం అని ప్రభుత్వం చెబుతోంది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు సామాన్యుల జేబు కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఒకవైపు రిజిస్టర్డ్ సర్వీస్ నమ్మదగినది. అలాగే చౌకగా ఉండేది. ఇప్పుడు దానిని ఖరీదైన స్పీడ్ పోస్ట్ సర్వీస్‌గా మార్చారు.ఈ ప్రతిపాదనను సెప్టెంబర్ 1 నుండి అధికారికంగా అమలు చేయాలని పోస్టల్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సూచనలు ఇచ్చారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, కోర్టులు, సంస్థలకు సెప్టెంబర్ ముందు దీని గురించి తెలియజేస్తుంది. రిజిస్టర్డ్ పోస్ట్ అన్ని మార్గదర్శకాలను జూలై 31 నాటికి సవరించాలి. ఇందులో మానవ ఆపరేషన్ ప్రక్రియ, శిక్షణా సామగ్రి, సాంకేతిక పత్రాలు మొదలైనవి ఉన్నాయి. రిజిస్టర్డ్ పోస్ట్ లేదా రసీదు ద్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ వంటి పదాలు ఇప్పుడు స్పీడ్ పోస్ట్‌గా మారనున్నాయి. పోస్టల్ శాఖ ఈ రిజిస్టర్డ్ సేవ బ్రిటిష్ కాలం నాటిది. ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, కోర్టులు, విద్యా సంస్థలు ఈ రిజిస్టర్డ్ పోస్టల్ వ్యవస్థను పూర్తిగా ఉపయోగించుకున్నాయి.ఆ సమయంలో కూడా ఈ సేవ పత్రాల భద్రత, సకాలంలో డెలివరీ, చట్టపరమైన ఆధారాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సేవ నమ్మకానికి చిహ్నం. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున ఇకామర్స్ రాక వినియోగదారుల అవగాహనలను మార్చివేసింది. దీని దృష్ట్యా, రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయాలని భావించింది. అయితే రిజిస్టర్డ్ మార్గాల ద్వారా పోస్ట్ పంపే లక్షలాది మంది పౌరులకు ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు, ఒక శకం ముగింపు కూడా.

# విదేశీ విద్య కోసం భారీగా రుణాలు చేయవద్దు: జోహో వ్యవస్థాపకుడు

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కలలు కంటున్న భారతీయ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రముఖ టెక్ సంస్థ జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు కీలక హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యంగా అమెరికాలో చదువుల కోసం పెద్ద మొత్తంలో విద్యా రుణాలు తీసుకోవడంలో ఉన్న ప్రమాదాల గురించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమెరికాలో ఉద్యోగ మార్కెట్ చాలా బలహీనంగా ఉందని, ఇమ్మిగ్రేషన్ పరమైన సవాళ్లు కూడా పెరిగాయని ఆయన స్పష్టం చేశారు.12 శాతం వడ్డీతో ఏకంగా రూ.70 లక్షల రుణం ఈ మేరకు తన "ఎక్స్" ఖాతాలో ఓ పోస్ట్ ద్వారా ఆయన వాస్తవ పరిస్థితిని వివరించారు. అమెరికాలోని ఓ చిన్న కాలేజీలో మాస్టర్స్ డిగ్రీ కోసం ఓ భారతీయ విద్యార్థి 12 శాతం వడ్డీతో ఏకంగా రూ.70 లక్షల రుణం తీసుకున్న ఉదంతాన్ని ఆయన పంచుకున్నారు. చదువు పూర్తయినా, ఆ విద్యార్థికి ఉద్యోగం దొరకడం గగనంగా మారిందని, త్వరలోనే రుణానికి సంబంధించిన ఈఎంఐలు కూడా మొదలుకానున్నాయని, ఈ పరిస్థితి తనను తీవ్రంగా కలచివేసిందని శ్రీధర్ వెంబు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విదేశీ విద్య కోసం ఇంత భారీగా అప్పులు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని ఆయన గట్టిగా సూచించారు. కేవలం విదేశాల్లోనే కాదు, భారత్‌లో చదువులకైనా ఇంత పెద్ద మొత్తంలో రుణాలు చేయడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు.నైపుణ్యానికి, ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీలు కూడా కేవలం డిగ్రీలను చూసి ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని మార్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిగ్రీల కంటే అభ్యర్థుల్లోని నైపుణ్యానికి, ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తమ జోహో సంస్థలో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇచ్చి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపైనే ఎక్కువగా ఖర్చు చేస్తామని,ఇతర కంపెనీలు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని ఆకాంక్షించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో ఉద్యోగ మార్కెట్ మరింత అనిశ్చితంగా మారిందని, అందుకే తమ కంపెనీ నియామకాల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోందని శ్రీధర్ వెంబు తెలిపారు. ఆయన పోస్ట్‌పై నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వస్తోంది.విదేశీ చదువుల మోజులో పడి ఆర్థికంగా చితికిపోవద్దని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీలో మోదీ, ముర్ముతో సమావేశం



**పనాజి,ఆగస్టు 4:** ప్రస్తుతం గోవా 20వ గవర్నర్‌గా మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మాజీ మంత్రిగా పనిచేస్తున్న భారతీయ రాజకీయ నాయకుడు. విజయనగరం సంస్థాన రాజకుటుంబానికి చెందిన ఆయన విజయనగరం చివరి మహారాజు చిన్న కుమారుడు. 2025 జూలై 14న భారత రాష్ట్రపతి ఆయనను గోవా గవర్నర్‌గా నియమించారుతొలి ఢిల్లీ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో ఆయన కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రామ్మోహన్ నాయుడులతోనూ భేటీ అయ్యారు, టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు.రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో భేటీ అశోక్ గజపతిరాజు తన ఢిల్లీ పర్యటనను రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశంతో ప్రారంభించారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత ఆయన రాష్ట్రపతిని కలవడం ఇదే తొలిసారి. ఈ సమావేశం గోవా రాష్ట్ర అభివృద్ధి, కేంద్రరాష్ట్ర సమన్వయం వంటి అంశాలపై చర్చలకు వేదికగా నిలిచినట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి భవన్ ఈ సమావేశాన్ని శ్రీలో పోస్ట్ చేస్తూ,గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో కలిశారు" అని పేర్కొంది.పార్లమెంట్‌లో ప్రధాని, కేంద్ర మంత్రులతో సమావేశాలు రాష్ట్రపతితో భేటీ అనంతరం, అశోక్ గజపతిరాజు పార్లమెంట్‌కు చేరుకుని ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ పార్లమెంట్‌లోని ప్రధాని చాంబర్‌లో జరిగింది. అనంతరం ఆయన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులతో విడివిడిగా చర్చలు జరిపారు. ఈ సమావేశాలు గోవా రాష్ట్ర పాలన, టీడీపీబీజేపీ కూటమి సమన్వయం, రాజకీయ వ్యూహాలపై కేంద్రీకృతమైనట్లు సమాచారం.టీడీపీ ఎంపీల స్వాగతం పార్లమెంట్ వద్ద అశోక్ గజపతిరాజుకు టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గవర్నర్‌గా ఆయన నియామకాన్ని ప్రశంసిస్తూ,గోవారాష్ట్ర అభివృద్ధికి ఆయన అనుభవం ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. అశోక్ గజపతిరాజు, విజయనగరం రాజవంశానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడిగా, 2014-2018 మధ్య మోదీ ప్రభుత్వంలో సివిల్ ఏవియేషన్ మంత్రిగా పనిచేశారు.

# మళ్లీ ఒక్కటవుతున్నసైనా నెహ్వాల్ పారుపల్లి కశ్యప్?



**న్యూఢిల్లీ,ఆగస్టు 1:**భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన మరో సంచలన విషయాన్ని వెల్లడించి క్రీడాభిమానులను, తన అభిమాన వర్గాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇటీవల భర్త పారుపల్లి కశ్యప్‌తో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించిన సైనా, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్ట్‌తో కొత్త చర్చకు తెరతీసింది.35 ఏళ్ల సైనా తన భర్త పారుపల్లి కశ్యప్‌తో కలిసి ఉన్న ఒక అందమైన ఫోటోను షేర్ చేస్తూ కొన్నిసార్లు దూరం మనకు సాన్నిహిత్యం విలువను నేర్పుతుంది. మేము ఇప్పుడు మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ రాసుకొచ్చింది సైనా నెహ్వాల్. ఈ పోస్ట్ చూస్తూనే అభిమానులు సంతోషంతో మునిగిపోయారు. జంట మళ్లీ ఒకరికొకరు దగ్గరవుతున్నారని తెలిసి అభిమానులు, క్రీడా ప్రపంచం ఆనందం వ్యక్తం చేసింది.శిక్షణ పొందుతూ గత నెలలో సైనా నెహ్వాల్ చేసిన ప్రకటన మాత్రం అందరినీ షాక్‌కు గురి చేసింది. 2018లో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సైనాకశ్యప్ జంట ఆరు సంవత్సరాలకు పైగా కలిసి జీవించింది. కానీ "కొన్నిసార్లు జీవితం మమ్మల్ని వేర్వేరు దిశల్లోకి నడిపిస్తుంది. బాగా ఆలోచించిన తర్వాత మేము విడిపోవాలని నిర్ణయించుకున్నాం" అని సైనా తన సోషల్ మీడియా వేదికలో రాసుకొచ్చింది. ఈ పోస్ట్ తర్వాత క్రీడా అభిమానులు విచారాన్ని వ్యక్తం చేశారు.సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ ఇద్దరూ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో బ్యాడ్మింటన్ శిక్షణ పొందుతూ పరిచయం అయ్యారు. అక్కడి నుంచి స్నేహం మొదలై, ఆ తర్వాత ప్రేమగా మారి,చివరికి 2018లో ఈ జంట వివాహం చేసుకుంది. గత కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు రావడంతో దూరమయ్యారని వార్తలు వచ్చాయి.సైనా కూడా సోషల్ మీడియాలో విడాకుల గురించి స్పష్టతనిచ్చింది.

# కిరణ్ అబ్బవరం తన కుమారుడికి శ్రీవారి సన్నిధిలో నామకరణం



**టాలీవుడ్,ఆగస్టు2:**నవతరం కథానాయకుడు కిరణ్అబ్బవరం,ఆయన సతీమణి రహస్య తమ కుమారుడికి,హను అబ్బవరం అని నామకరణం చేశారు.కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఈరోజు ఈ వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో,సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.తిరుమలలో నామకరణ వేడుక శ్రీవారి ఆశీస్సులతో పాటు,ఆంజనేయ స్వామి అనుగ్రహం తమబిడ్డకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఈ పవిత్రమైన ప్రదేశాన్ని ఎంచుకున్నట్లు కిరణ్,రహస్య దంపతులు తెలిపారు.మే నెలలో హనుమాన్ జయంతి పర్వదినాన వారికి కుమారుడు జన్మించిన విషయం తెలిసిందే.ఈ శుభసందర్భాన్ని,ఇప్పుడు నామకరణ వేడుకను దైవభక్తితో జరుపుకోవడం పై అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు.తిరుమలలో జరిగిన ఈవేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కిరణ్ అబ్బవరం సంతోషం ఈసందర్భంగా కిరణ్ అబ్బవరంమీడియాతో మాట్లాడుతూ తన సంతోషాన్ని పంచుకున్నారు.ఆంజనేయ స్వామి అంటేమాకు ఎంతో భక్తి.ఆయనకు గుర్తుగా మాఅబ్బాయికి హను అని పేరుపెట్టాం.శ్రీవారి సన్నిధిలోఈకార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ క్షణాలు మా ఇద్దరికీ ఎంతో భావోద్వేగభరితంగా,మధురంగా మిగిలిపోతాయి" అని ఆయన అన్నారు.

# సుధీర్ బాబు జటాధర టీజర్ విడుదల తేదీ ఖరారు!



టాలీవుడ్నటుడుసుధీర్‌బాబు నటిస్తున్న తాజా చిత్రం జటాధర.వెంకట్‌కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈసినిమా తెలుగు,హిందీ భాషల్లో బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది.ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లుసోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈసినిమా టీజర్‌ను ఆగస్టు8న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈసందర్భంగా కొత్తలుక్‌ను కూడా విడుదల చేశారు.టీజర్ అప్‌డేట్‌తో ఆసక్తి రేపుతున్న కొత్త లుక్ విడుదలైన కొత్త లుక్‌లో ఒకవైపు శివుడు, మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు,ఇంకోవైపు ఉగ్రరూపంలోకనిపిస్తున్న సోనాక్షిసిన్హా లూక్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రంలో యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరితమైన సన్నివేశాలు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తాయని టీజర్ అప్‌డేట్ లుక్ హింట్ ఇస్తుంది.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD